# జయహో
# కేసీఆర్

*...One and only*




జన్మదినోత్సవ
ప్రత్యేక
ప్రచురణ
శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నిజం చేసిన దార్శనికుడు

ప్రజల హృదయాల్లో తిరుగులేని నాయకుడిగా చరిత్ర సృష్టించిన

**అధినాయకుడికి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు**

- డా॥ టి. వేణుగోపాల్ రెడ్డి, విజయార్కె

# శుభారంభం... జన్మదినోత్సవం...

ఇది శుభారంభం

ఇది జన్మదినోత్సవ మహా సంబురం

తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిన నేత

తెలంగాణ ప్రజల గుండె సవ్వడి

అభిమానుల అభిమాన ఝరి

జయహో కేసీఆర్

అని నినదించే నామధేయం

కల్వకుంట్ల చంద్రశేఖరరావు...

తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి

తెలంగాణ సాధనలో ముందు నిలిచిన సారథి

ఉద్యమాల సూరీడు

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ధీరుడు...

పుట్టినరోజు...

ప్రజల హృదయాల్లో నిలిచినరోజు...

జయహో కేసీఆర్...

## జన్మదినోత్సవం... అభిమానులకు పర్వదినం

ఆకాశంలో నక్షత్రాలు నేలవైపు చూసి దీవించాయి.

ఒక నక్షత్రం భూమి మీద జన్మించింది.

# ఘనవిజయం... విజయోత్సవం...

ఇది ఒక్కడు... ఒకే ఒక్కడు...

ఏక వ్యక్తి సైన్యమై సాధించిన

ఘనవిజయం... మహావిజయమిది

ఆ ఒక్కడి వెంట కదిలిన

మహాజన ప్రభంజనం

ఇది అద్భుతం

ఇది స్ఫూర్తిదాయకం

ఇది చరితలో నిలిచిన

సువర్ణాక్షర లిఖితం

తెలంగాణ సాధన

బంగారు తెలంగాణ ఆచరణ

అభివృద్ధికి బాసట

కేసీఆర్ జేజేలు అంటూ

నినదించే తెలంగాణ గొంతుక

## విజయోత్సవం...

ఎన్నికలు అంటే ప్రజలు కనే కలలను నిజం చేసే నాయకులను ఎన్నుకునే అవకాశం.

# మా ఆకాంక్ష...

జాతీయ రాజకీయాల్లో ఒక ప్రభంజనం...

మీ ఆశయాల ఆలోచనల్లో నుంచి వెలికి వచ్చిన...

ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు జాతీయ రాజకీయాల్లో కీలక మార్పుకు దోహదం చేస్తుంది.

ఏకతాటిపై అన్ని పార్టీలను నిలిపి దేశాభివృద్ధికి...

తద్వారా రాష్ట్రాల పురోభివృద్ధికి కృషి చేసే దిశగా అడుగులు కదిపిన కేసీఆర్ ఆశయాల ఆలోచనలను రాష్ట్ర ప్రజలే కాదు వివిధ పార్టీలు స్వాగతిస్తున్నాయి.

ఇది శుభపరిణామం...

ఫెడరల్ ఫ్రంట్ స్థాపించి తద్వారా కీలకమైన జాతీయ రాజకీయాల్లో మీరు అనుకున్న లక్ష్యం సాధించాలి.

పార్లమెంట్ ఎన్నికల్లో ఫెడరల్ ఫ్రంట్ విజయం సాధించాలి

రాష్ట్రానికే పెండింగ్ ప్రాజెక్ట్స్ పరిష్కరించే దిశగా అడుగులు పడాలి.

జాతీయ రాజకీయాల్లో రాణించాలి.

మీ నేతృత్వంలో ఫెడరల్ ఫ్రంట్ విజయాన్ని సాధించాలి.

తద్వారా రాష్ట్రానికి మరిన్ని ప్రయోజనాలు చేకూరాలి.

రాష్ట్ర అభివృద్ధికి మీ సారథ్యంలో ఫెడరల్ ఫ్రంట్ ఒక వేదిక కావాలి.

ఇది మా ఆకాంక్ష.

★★★

# కేసీఆర్ ప్రత్యేకతలు

రికార్డును బ్రేక్ చేస్తూ మరో రికార్డు సృష్టిస్తూ తన రికార్డును తానే అధిగమించ గల దిట్ట శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి, మలి ముఖ్యమంత్రి తానే.

ఎనిమిదిసార్లు శాసనసభకు ఎన్నికైన ఘనత కేసీఆర్ చరిత

లోక్‌సభకు ఐదుసార్లు ఎన్నికయ్యారు.

మాటల్లో కేసీఆర్ మాంత్రికుడు. తెలుగు పదాల తెలంగాణ మాండలీకానికి కొత్త సొబగులు అద్దడంలో ప్రథముడు...

మంచి వాగ్ధాటి... వక్త, శ్రోత... ఏ విషయాన్ని అయినా అనర్గళంగా మాట్లాడగలడు...

నమ్మిన విషయాన్ని ఆచరణలో పెట్టడానికి ఎన్ని అవరోధాలు ఎదురైనా లెక్కచేయని తత్త్వం.

ముక్కుసూటిగా మాట్లాడే నైజం

కేసీఆర్‌లో దైవాన్ని చూసాను.... అంటునన్నారు మంత్రి మహమూద్ అలీ...

కేసీఆర్ స్నేహానికి ప్రాణం ఇస్తాడు... ఒక్కసారి నమ్మితే ఆ వ్యక్తిని గుండెల్లో పెట్టుకుంటాడు.

శ్రీ కేసీఆర్‌తో కలిసి ప్రమాణ స్వీకారం చేసిన ఒకే ఒక్కడు...

మంత్రి మహమూద్ అలీ...

“2001 నుంచి కేసీఆర్ ను వెన్నంటి వున్నానని, తనకు మంత్రి పదవి వస్తుందని

# ఆకాశవాణి

ఒక జననం... ఒక గమనం... చరితలోన ఒక అధ్యాయం...

17 ఫిబ్రవరి 1954.

ఒక అద్భుతం పురుడు పోసుకుంది.

ఒక భవిష్యత్తు ఆశాజ్యోతి వెలుగురేఖలు పరుచుకున్నాయి.

ఆ క్షణం ఎవ్వరూ ఊహించి వుండరు.

నాన్న రాఘవరావు గానీ, అమ్మ వెంకటమ్మ గానీ అనుకుని వుండరు.

పొత్తిళ్లలో ఊపిరిపోసుకున్న తన బిడ్డ...

భవిష్యత్తులో కోట్లాది ప్రజల హృదయాల్లో వెలుగును నింపుతాడని

ఆ క్షణం ఆ ఊరు కూడా భావించి వుండదు...

అరచేతిలో ఇమిడే ఈ బిడ్డడు భవిష్యత్తులో పిడికిలి బిగించి రాష్ట్రాన్ని సాధించి ఎందరికో అభయహస్తాన్ని అందిస్తాడని...

ఒక పల్లెలో పురుడు పోసుకున్న బుడతడు, ఇంతై, ఇంతింతై వటుడింతైనట్టు... ఎదిగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెడతాడని...

ఇది ధరిత్రిలోన ఒక వ్యక్తి సాధించిన విజయం...

ఇది చరితలోన ఒక వ్యక్తి లిఖించిన స్ఫూర్తి అధ్యాయం.

జననం సర్వసాధారణం... కానీ జన్మించిన బిడ్డ ఎదిగి చరిత్రలోన నిలబడడం అద్భుతం... అసాధారణం... ప్రేరణ మంత్రం.

# స్ఫూర్తి మంత్రం

అక్కడ రెండు రాజ్యాల మధ్య యుద్ధం జరుగుతుంది.

సైనికులు హోరాహోరి పోరాడుతున్నారు.

రెండవ రాజ్యానికి చెందిన సైనికులు నీరసంగా వున్నారు...

ఓడిపోతామన్న భయం కనిపిస్తోంది.

మొదటి రాజ్యానికి చెందిన సైనికుల్లో ఉత్సాహం.

తాము గెలుస్తామన్న ధీమా...

ఎందుకంటే తమ మహారాజు కూడా ఒక సైనికుడై తోటి సైనికులకు ధైర్యాన్ని అందిస్తూ, వాళ్ళలో ఉత్సాహాన్ని కలిగిస్తూ పోరాడుతున్నాడు.

లీడర్ అంటే తను ముందు నడుస్తూ తమ అనుచరులను గెలుపువైపు నడిపించేవాడు.

నాయకత్వ లక్షణాలు వున్న వ్యక్తి తన ఇంటిని, తన వృత్తిని ముందుకు తీసుకుని వెళ్ళగలరు.

నాయకుడు అంటే జనంతో కలిసి నడిచేవాడు... ముందుకు నడిపించేవాడు.

మీలోని ది లీడర్... క్వాలిటీస్ మిమ్మల్ని చరిత్రలో నిలబెడతాయి....

ఆ క్వాలిటీస్ లీడర్ ని తయారుచేస్తాయి...

ప్రజల నుంచే ప్రజలను ముందుకు నడిపించే నాయకుడు వస్తాడు.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ది లీడర్ గురించి...

లీడర్ షిప్ క్వాలిటీస్ తో సక్సెస్ సాధించాలనుకునే వారికోసమే...

మీ ఫేవరెట్ రైటర్స్... డాక్టర్ టి. వేణుగోపాల్‌రెడ్డి, విజయార్కెలు అందిస్తోన్న మరో గొప్ప పుస్తకం...

## జయహో కె.సి.ఆర్

**ఇది మేన్‌రోబో పబ్లికేషన్స్ ప్రతిష్ఠాత్మక ప్రచురణ**

# ప్రారంభానికి ముందు...

అక్షరాలు ఒక్కటే...

కానీ అవి వ్యక్తపరిచే భావాలు వేరు...

వ్యక్తులు సమానమే...

కానీ ఆ వ్యక్తులు తమ వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దుకునే తీరు వేరు.

ఒకే భావాన్ని వేరు వేరు పదాలతో ఎలా చెప్పవచ్చు...

కొందరి వ్యక్తిత్వాలను వివిధ రూపాల్లో ఆవిష్కరించవచ్చు.

ఇంటికి పెద్ద నాయకుడు

ఆ నాయకుడు కుటుంబం అనే సామ్రాజ్యాన్ని ప్రజారంజకంగా అంటే కుటుంబం మెచ్చేలా... కుటుంబాన్ని ముందుకు నడిపించాలి... నడిపిస్తాడు.

ఒక కార్యాలయానికి బాస్ నాయకుడు

ఒక వూరికి

ఒక పట్టణానికి

ఒక రాష్ట్రానికి

ఒక దేశానికి...

ఈ సృష్టికి నాయకుడు అధినాయకుడు ఆ దేవదేవుడు...

ఆ చల్లని చూపులు నాయకుడిని దేవుడిని చేస్తాయి.

# నీడల్లో నిజాలు...
# అడుగుజాడల్లో వాస్తవాలు

మనం జీవించినంతకాలం మనతో వచ్చేవి ఏవి?

ఈ ప్రశ్నకు సమాధానం ఆలోచించి చూడండి. వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నప్పుడు ఈ ప్రశ్న వేస్తే చాలా మంది... చాలా రకాల సమాధానాలు చెప్పారు.

మనం సంపాదించే డబ్బు... స్థలాలు, స్థిర చరాస్తులు, మన తర్వాత మన వారసుల పరం అవుతాయి. చట్టపరంగా కూడా...

మనం సాధించుకున్న పదవులూ మనతో రావు. బిరుదులూ, అవార్డ్స్ ఇవీ మనతో రావు...

కానీ మనతో వచ్చేది మన జాడ...

మన ఉనికి...

మన వ్యక్తిత్వం...

మనం జీవించి ఉన్నంత వరకూ మనతో కదులుతూ మన వెంటే నీడ వస్తుంది.

మరణానంతరం...

నిప్పుల్లో మనతో మన నీడ కూడా కనుమరుగైపోతుంది.

# మన కోసం... జనం కోసం...

మన కోసం బ్రతికితే మరణించేవరకు మాత్రమే మనం జీవించి వుంటాం... అదే జనం కోసం బ్రతికితే మరణించాక కూడా చరిత్రలో బ్రతికే వుంటాం.

ఇది వరకు ఇదే పుస్తకంలో చర్చించినట్టు...

మహాత్ముడు మొదలు, మదర్ థెరిసా వరకూ అలా బ్రతికిన వాళ్ళే.

తెలంగాణా ఉద్యమ సమయంలో కెసీఆర్ ఒక మాటన్నారు. "నేను చనిపోయే వరకు మాత్రమే బ్రతకాలని అనుకోవడం లేదు... చనిపోయాక కూడా ప్రజల హృదయాల్లో బ్రతికే వుండాలని కోరుకుంటున్నాను. తెలంగాణా రాష్ట్ర సాధన కోసం నేను మొదలుపెట్టిన ఈ ఉద్యమం తెలంగాణా సాధించేవరకూ కొనసాగుతూనే వుంటుంది" అన్నారు. అలానే తెలంగాణా సాధించారు... ప్రజల హృదయాల్లో చెదరని ముద్ర వేసారు. నాయకుడిలో వుండవలసిన కమిట్‌మెంట్, ఆ నాయకుడిని ప్రజా నాయకుడిగా మారుస్తుంది.

కెసీఆర్‌లోని ఈ నాయకత్వ లక్షణం కమిట్‌మెంట్ తో ముడిపడి వుంది. ఏ వ్యక్తి అయినా తన తదనంతరం కూడా బ్రతికే వుండాలి అని అనుకుంటే... తను చేసే ప్రతీ పనిలో నిజాయితీ, నిరంతర తపన, నిర్విరామ కృషి వుండాలి. ఈ లక్షణాలే ఉద్యమ విజయానికి, తెలంగాణా రాష్ట్ర సాధనకు, ఈ రోజు ముఖ్యమంత్రిగా అధికార పీఠాన్ని అధిరోహించడానికి, ఒక ప్రేరణగా, ఒక ఉదాహరణగా నిలిచింది.

# నా మనసు సున్నితం... స్వీయ విశ్లేషణ

కెసీఆర్ మనసులోని మాటను నిర్మొహమాటంగా చెప్పేస్తారు. ఆయన భాష జనం భాష... ఆయన ధ్యాస జనం ఘోష...

జనం బాధలను తన బాధలుగా భావిస్తారు. తెలంగాణా రాష్ట్ర స్వప్నాన్ని జనం కలగా, వారి ఆకాంక్షగా భావించారు. తెలంగాణా రాష్ట్ర సాధన తన బాధ్యతగా, ప్రజలు తన భుజస్కందాలపై ఉంచిన కర్తవ్యంగా శిరసా వహించారు.

తన గురించి తను విశ్లేషించుకుంటూ కెసీఆర్ ఇలా అంటున్నారు.

మొదటి నుంచి నా మనసు సున్నితం. ఎవరికి ఏ సమస్య వచ్చినా తట్టుకోలేను. అవతలి వాళ్ళు ఒడ్డున పడేదాకా అవే ఆలోచనలు ప్రజా జీవితంలోకి వచ్చేదాకా, అయితే జనం ఇబ్బందుల్లో వుంటే ఇంటికి కూడా వెళ్లాలని అనిపించేది కాదు.

నిరుపేదల కష్టాలను తలుచుకుంటే కళ్ళల్లో నీళ్ళు తిరిగేవి. మూడు పూటలా తిండి దొరకడమే గగనమైన రోజుల్లో... ఆడపిల్ల పెళ్ళంటే మాటలు కాదు. అందుకే సిద్ధిపేట ఎమ్మెల్యే గా వున్నప్పుడు, నియోజక వర్గంలో సామూహిక వివాహాల సాంప్రదాయాన్ని మొదలుపెట్టాను.

స్థానిక వ్యాపారుల సాయంతో బియ్యం, పప్పు, నూనె వంటివి శాశ్వతంగా అందించే ఏర్పాటు చేసాను. ఇప్పటికీ ఈ సంప్రదాయం నీడలో ఏటా ఎన్నో నిరుపేద జంటలు ఒక్కటవుతున్నాయి. నాకు చాలా తృప్తినిచ్చే విషయం ఇది.

# మడమతిప్పని మనస్తత్వం...

కెసీఆర్‌ను అగ్రభాగంలో నిలబెట్టింది...

కెసీఆర్ ఉద్యమానికి సంబంధించి చెప్పిన మాటల్లోని ఈ వ్యాఖ్యల్ని పరిశీలిస్తే కెసీఆర్ మనస్తత్వం అర్ధమవుతుంది.

"నన్ను తిట్టినంతగా ఎవర్ని తిట్టి వుండరు, నాపై వచ్చినన్ని ఆరోపణలు దేశచరిత్రలో ఏ నాయకుడి పైనా వచ్చి ఉండకపోవచ్చు. నా లక్ష్యం రాష్ట్ర సాధన. నా దృష్టి అంతా ఉద్యమం మీదే. ఉద్యమానికి ఏ మాత్రం పనికి రాని విషయాల్ని ఎందుకు పట్టించుకోవాలి? పదవుల్ని గడ్డిపోచతో సమానంగా చూశాను" ప్రతి ఉద్యమం విజయం కాకపోవచ్చు. గతంలోనూ తెలంగాణా రాష్ట్రానికి సంబంధించిన ఉద్యమం మొదలైంది. ఆందోళనలు జరిగాయి.

కెసీఆర్ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళినప్పుడు... ఎన్నో విమర్శలు... పెదవి విరుపులు సర్వసాధారణమే...

అయితే వాటికీ కెసీఆర్ ప్రతిస్పందించిన తీరు అసాధారణం... నాయకత్వ లక్షణాలకు ఆదర్శనీయం.

నిజమే కెసీఆర్‌ను తిట్టినవాళ్ళు, విమర్శించిన వాళ్ళూ వున్నారు. అయితే నాయకుడు అన్న వ్యక్తి విమర్శల జడివానను తట్టుకోగలగాలి. వాటిని తేలిగ్గా తీసుకోవాలి. ఎదురుదాడి కన్నా రెట్టించిన పోరాటపటిమను సిద్ధం చేసుకోవాలి.

# నాయకత్వం ఒక అవతారం

దేవుడు శిష్టరక్షణ, దుష్టశిక్షణ కోసం అవతారాలు దాలుస్తాడు.

నాయకుడు ప్రజలను ముందుకు నడిపించడానికి...

నాయకత్వాన్ని బాధ్యతగా స్వీకరించడానికి...

తనను నమ్మినవారిని కంటికి రెప్పలా చూసుకోవడానికి నాయకుడి అవతారం ఎత్తుతాడు.

నాయకుడు అంటే ప్రజలకు దేవుడితో సమానమే...

తెల్లవారికి ముచ్చెమటలు పట్టించిన అల్లూరి సీతారామరాజు...

తెల్లవారిని తరిమికొట్టిన మహాత్ముడు...

ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టిశ్రీరాములు...

పుచ్చలపల్లి సుందరయ్య...

చేగువేరా...

లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ....

సింగపూర్ లాంటి దేశాన్ని అతిశక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దిన దివంగత నేత లీ క్వాన్ యూ...

ఇంకా ఎందరో ప్రముఖులు, నాయకులూ నాయకత్వం అనే పదానికి అర్థం చెప్పినవారు.

# ఆశ... ఆశయం... ఆకాంక్ష...

ఆశ, శ్వాస ఈ రెండింటికీ అవినాభావ సంబంధం వుంది.

ఆశ లేని మనిషి జీవితంలో ఏదీ సాధించలేడు.

శ్వాస పీల్చకుండా ఏ ప్రాణీ బ్రతకలేదు.

అయితే ఆశ వ్యక్తిగతమైనదిగా కాకుండా వ్యవస్థాపరంగా వుండాలి.

అప్పుడు ఆ ఆశ కోట్లాది తెలంగాణా ప్రజల గొంతుకగా మారుతుంది.

కేసీఆర్ ఆశ వ్యవస్థాపరమైనది.

ఈ పుస్తకం రాస్తోన్న సమయంలో ఒక మహిళను కేసీఆర్ మీద మీ అభిప్రాయం ఏమిటని అడిగితే...

"ఒక వ్యక్తి గురించి చెప్పమంటారా? కేసీఆర్ అనే మహాశక్తి గురించి చెప్పమంటారా?" అని ఎదురు ప్రశ్న వేసింది.

తన దృష్టిలో... తన దృష్టిలోనే కాదు తనలాంటి చాలామంది మహిళల దృష్టిలో కేసీఆర్ ఒక శక్తి, మహా శక్తి.

ఆ మహిళ పేరు తేజారాణి తిరునగరి...

ఆమె ఒక ఉద్యోగిని మాత్రమే కాదు... ఒక రచయిత్రి...

క్యాన్సర్‌తో పోరాడి గెలిచిన యోధురాలు...

ఉద్యమ సమయంలో గృహిణులు, ఉద్యోగినులు కేసీఆర్‌ను కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jayaho+KCR**

* * *